PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA
DK MEDIA
OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details: 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 329 ఆదివారం, జూన్ 21 2026 , పేజీలు - 5 వెల : 5 రూ/-

### నీట్ అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా

# పరీక్ష రాయాలి

## : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 20, :** నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయా లని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్నారు. తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం..దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని తెలిపారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

### 27 లక్షల మంది విద్యార్థులకు విజయ

# పాలు అందిస్తాం

## : భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జూన్ 20, :** పాడి రైతుకు భరోసా కల్పిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విజయ డెయిరీకి ప్రభుత్వ అండగా ఉంటుందని మాటి చ్చారు. 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని వివరించారు. ఈరోజు (శనివారం) సచివా లయంలో పాల సేకరణ, వినియోగంపై భట్టివిక్రమార్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తిపై సమగ్ర నివేదిక కోరారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టివిక్రమార్క మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు విజయ డెయిరీ పాలు అందజేస్తామని చెప్పుకొచ్చారు. పాడి రైతులకు బకాయిలు లేకుండా చెల్లింపులు చేస్తామని తెలిపారు. రైతులకు సమయానికి బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పరిశ్రమే వెన్నెముక..పాలిచ్చే పశువుల అసలు సంఖ్య గుర్తించాలని అధికారులకు మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

### వానాకాలంలో బేఫికర్.. హైదరాబాద్‌లో వరద ముప్పు నివారణకు

# హైడ్రా 24/7 యాక్షన్ ప్లాన్..




మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వానాకాలంలో హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైడ్రా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జలవిహార్‌లో ఏర్పాటు చేసిన మాన్సూన్ రెస్పాన్స్ టీమ్‌ల ప్రత్యేక సమావేశంలో పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో హైదరాబాద్‌లో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.వర్షాకాలం ప్రారంభమవుతోంది. చిన్నపాటి వర్షానికే హైదరాబాద్‌లో పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతున్న నేపథ్యంలో.. హైడ్రా అప్రమత్తమైంది.ముందస్తు జాగ్రత్తలు చేపడుతోంది. ఈ క్రమంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ హైడ్రా సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. వర్షాకాలం అప్రమత్తంగా ఉండి.. నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హైడ్రా సిబ్బందికి సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల దృష్ట్యా.. ఉన్నట్లుండి భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రజలకు వరద కష్టాలు లేకుండా జాగ్రత్త పడగలమని సూచించారు. శనివారం రోజున జలవిహార్‌లో మాన్సూన్ రెస్పాన్స్ టీమ్‌లతో హైడ్రా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.

# వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి మంత్రి సీతక్క లేఖ

**హైదరాబాద్, జూన్ 20, :** వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు. ఈరోజు (శనివారం) హైదరా బాద్ లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యా యం చేస్తోందని పేర్కొన్నారు.పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలి..రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుము రంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ



పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు. నిధుల పంపిణీ విషయంలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వీబీజీ రామ్‌జీ పరిధిలో అనుమతించాలని కోరారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు గతంలోలాగే 90 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత భూ అభివృద్ధి పనులను తొలగిస్తే చిన్న రైతులకు నష్టమని చెప్పారు.జీవనోపాధి పనులను కొనసాగించాలి..ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉపయో గపడే జీవనోపాధి పనులను కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు. వరదలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలకు అనుమతి ఇవ్వాలని కోరారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతా లు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహా యింపు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కల పెంపకం, అటవీకరణ కార్యక్రమాలకు ఉపాధి విరామం వర్తింపజేయొద్దని అన్నారు. దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టంలో మార్పులు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో


# 1-డే కౌంట్‌డౌన్ ఈవెంట్

**హైదరాబాద్, జూన్ 20:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేకంగా 1-డే కౌంట్‌డౌన్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు రాంచందర్ రావు, ఎంపీలు లక్ష్మణ్, ఈటెల రాజేందర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మా ట్లాడుతూ.. 12వ ప్రపంచ యోగా దినోత్సవం కౌంట్ డౌన్ కార్యక్రమానికి అందరికీ స్వాగతమని అన్నారు. రేపు(ఆదివారం) 200 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొంటాయని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోల్‌క తాలో జరిగే యోగా వేడుకల్లో పాల్గొంటారని కిషన్ రెడ్డి




తెలిపారు. గత 12 ఏళ్లుగా కోల్‌కతాలో యోగా దినోత్సవ వేడుకలు జరగలేదన్నారు. యోగా డే సెలబ్రేషన్స్ కోసం నెల రోజులుగా అందరూ కలిసి ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. గత ఏడు సంవత్సరాలుగా యోగా వేడుకలకు 24 గంటల ముందు కౌంట్ డౌన్ కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.భారత్ అందించిన గొప్ప కానుక యోగా: వెంకయ్య నాయుడు రేపు యోగా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. యోగా ఒక మతానికి పరిమితం కాదన్నారు. యోగా చేస్తే సమగ్ర మనిషిగా మారుతారని తెలిపారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా అని చెప్పుకొచ్చారు. సర్వమానవ, సౌభ్రాతృత్వం, సర్వతోముఖాభివృద్ధికి యోగా అవసరమన్నారు. మానవ చైతన్యానికి నిదర్శనం యోగా అని పేర్కొన్నారు. పూర్వీకులు రంగరించి మనకు అందించిన జీవన విధానం యోగా అని.. ఆరోగ్య, ఆధ్యాత్మిక, యోగా అని అన్నారు.

## ఘనంగా 'పశ్చిమబంగ దివస్' వేడుకలు.. పాల్గొన్న ప్రధాని మోదీ



**తారకేశ్వర్ (పశ్చిమ బెంగాల్), జూన్ 20:** పశ్చిమ బెంగాల్ తారకేశ్వర్‌లో ఘనంగా నిర్వహించిన 'పశ్చిమబంగ దివస్' వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. రాష్ట్రంలో కొత్తగా బాధ్యతలు చేప ట్టిన ముఖ్యమంత్రి సువేందు అధికారితో కలిసి ప్రధాని ఈ వేడుకల్లో పాలుపం చుకు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ సమగ్ర వికాసం కోసం తమ ప్రభుత్వం అత్యంత వేగంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ చరిత్రాత్మక 'పశ్చిమబంగ దివస్' రాష్ట్రంలో సరికొత్త అభివృద్ధి విప్లవానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తాను గట్టిగా నమ్ముతున్నానని ప్రధాని అన్నారు. బెంగాల్ అభివృద్ధి చెందితేనే దేశం మరింత ముందుకు దూసుకెళ్తుందని మోదీ పేర్కొన్నారు. కేవలం వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా, పశ్చిమ బెంగాల్ మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ పలు రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభించారు.. శంకుస్థాపనలు చేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం, చుట్టారు.

## "నేను జోక్ చేశాను.. బాస్‌లా అథారిటీ చూపించలేదు"

### : జీ7 వైరల్ కామెంట్‌పై ట్రంప్ సంచలన వివరణ



ఫ్రాన్స్ వేదికగా జరిగిన అంతర్జాతీయ జీ7 శిఖరాగ్ర సదస్సులో తీవ్ర సంచలనం సృష్టించిన తన 'ఐ యామ్ ది బాస్' వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు స్పష్టతని చ్చారు. ప్రపంచ దేశాల అధినేతలంతా కూర్చు న్న హాల్‌లోకి అడుగు పెడుతూ ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్య.. ప్రపంచవ్యాప్తంగా అమెరికా పెద్దరి కంపై పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. అయితే 'ది ఆక్సియోస్ షో' ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్.. తాను అక్కడ ఎవరికీ బాస్‌లా ఆర్డర్లు వేయాలని అనుకోలేదని, కేవలం వాతావరణాన్ని తేలికపరచడానికి సరదాగా జోక్ చేశానని చెప్పుకొచ్చారు.అంతర్జాతీయ వేదికలపై తనదైన శైలి వ్యాఖ్యానిస్తూ.. ఎప్పుడూ వార్తల్లో నిలిచే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా జీ7 సదస్సులోనూ సంచలన కామెంట్లు చేశారు. ముఖ్యంగా తనను తాను 'ఐ యామ్ ది బాస్' (నేనే బాస్‌ను) అని చెప్పుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. అందరూ దీనిపై స్పందించారు. ఇది సరైన పద్ధతి కాదని, జీ7 దేశాల సదస్సులో అందరి భాగస్వామ్యం ఒకేలా ఉంటుందని.. దీనికి ఎవరూ బాస్ కాదని రాసుకొచ్చారు. అయితే తాజాగా దీనిపై ట్రంప్ స్పందించారు. తాను బాస్‌లా అథారిటీ చూపించాలని ఆ కామెంట్ చేయలేదని.. కేవలం జోక్ మాత్రమే చేశానంటూ వివరించారు. తాను కేవలం సరదాగా అందరినీ నవ్వించడానికే ఆ మాట అన్నానని స్పష్టం చేశారు. ప్రముఖ అంతర్జాతీయ టాక్ షో 'ది ఆక్సియోస్ షో' ఇంటర్వ్యూలో ట్రంప్ పాల్గొని.. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన ఆ దౌత్యపరమైన క్షణాల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని వివరించారు.

### పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ

# నిధుల విడుదల

**పల్నాడు జిల్లా, జూన్ 20, :** పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలోని లింగంగుట్లలో ఈరోజు(శనివారం) విడుదల చేశారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రూ.3,125 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.7 వేలు జమ చేశామని పేర్కొన్నారు. బటన్ నొక్కగానే 99.8 శాతం రైతులకు నిధులు జమయ్యాయని తెలి పారు. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామన్న హామీ నిలబెట్టు కున్నామని స్పష్టం చేశారు.జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు..జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. విధ్వంసం నుంచి ఏపీని వికాసం వైపు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. సంపద సృష్టిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని వివరించారు.




2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని తెలిపారు. మనం ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుండాలని ఆకాంక్షించారు. వైసీపీ హయాంలో రైతులకు అన్నీ కష్టాలే అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉందని వ్యాఖ్యానించారు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన.. 6 నెలలకు కూడా డబ్బులు వచ్చేవి కాదని అన్నారు. ఇప్పుడు 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా రైతుల అవసరాలను గుర్తిస్తున్నామని చెప్పుకొచ్చారు. అన్నదాతలు యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచిం చారు.ప్రకృతి సేద్యం వైపు ప్రపంచం చూస్తోంది..మళ్లీ ప్రకృతి సేద్యం వైపు ప్రపంచం చూస్తోందని సీఎం చంద్రబాబు తెలి పారు. రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. పామాయిల్ పంటలో అంతర్గత పంటలూ వేసుకోవచ్చని చెప్పారు. మనం ప్రకృతి సేద్యం వైపు మారాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వా రా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతామని అన్నారు. రాయల సీమ హార్టి కల్చర్ హబ్‌గా తయారైందని వివరించారు. పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. నదుల అనుసం ధానం తన జీవిత ఆశయమని ఉద్ఘాటించారు. నదుల అనుసం ధానం జరిగితే ఏపీకి తిరుగుండదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

ఆదివారం,
జూన్ 21 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో
# దుక్కిటెద్దు మృతి



**తొర్రూరు, విశాలజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామం లో ఎండీ వాలీబాషా రైతు దుక్కిటేద్దు మృతి చెందిన ఘటన రైతు కుటుంబంలో విషాదం నింపింది వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం తన వ్యవసాయ క్షేత్రంలో నారుమడి దున్నుతుండగా పొలములో ఉన్న కరెంటు స్తంభం స్టే వైరు కు ఎటువంటి రక్షణ లేకపోవడంతో విద్యుత్ సరఫరా జరిగి ఎద్దు కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది రైతు ఎద్దును కాపాడడానికి వెళ్ళడానికి ప్రయత్నించి రైతుకు విద్యుత్ ఘాతం తగలడంతో వెంటనే అక్కడి నుంచి దూరంగా జరిగి ప్రాణాలతో బయటపడ్డాడు స్తంభముకు ఉన్నటువంటి స్టే వైరు ఆ వైరుకు ఎగ్ ఇన్సులేటర్ పెట్టకపోవడంతో కరెంటు ప్రవహించి ఎద్దు చనిపోవడం జరిగింది ఇది కరెంటు అధికారుల వల్ల నిర్లక్ష్యమే కారణమని పక్క రైతులు తెలిపారు . ఇప్పటికైనా విద్యుత్ వైర్లను సక్రమంగా అమర్చి రైతులు పశువుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా రైతు వలి భాషకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారాన్ని రైతు వేడుకుంటున్నాడు.

## ఆదర్శంగా నిలిచిన ఫతేపురం
## సర్పంచ్ మాధవరెడ్డి




**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూరు మండలం ఫతేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తన కూతురుని మాటేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏడవ తరగతి ఇంగ్లీష్ మీడియం లో చేర్పించారు. అదే గ్రామానికి చెందిన ఇట్టే నాగిరెడ్డి మరియు పోలేపల్లి గ్రామానికి చెందిన పి. సమ్మయ్య గారు వీరి పిల్లలను కూడా మాటేడు ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. అన్ని సౌకర్యాలు కలిగిన మాటేడు ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల పట్ల ఆకర్షితులై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో అడ్మిషన్ పొందడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులను మాటేడు గ్రామ సర్పంచి శ్రీ ఎన్ సునీల్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. ప్రేమలత , డి. శ్రీధర్, డి. సంజయ్ కుమార్, కె .రాజు, జె. శోభ ,డి.యాకాంబ్రం, జి. సునీత, ఎం .రవికుమార్ గార్లు పాల్గొన్నారు.


## దాట్ల హై స్కూల్‌లో ఘనంగా
## యోగ దినోత్సవం



- జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య

**విశాలజ్యోతి,దంతాలపల్లి:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పిడి సాయి కుమార్ పిల్లలచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ కృష్ణయ్య మాట్లాడుతూ యోగ దినోత్సవం రోజే కాకుండా ప్రతి రోజు ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల మానసిక శారీరక రుగ్మతలు తొలిగి ఆరోగ్యంగా జీవిస్తారని తద్వారా ఆరోగ్య కరమైన సమాజం తయారవుతుందని పిల్లలుగా మీరు రోజు విధిగా యోగ చేయడం వల్ల మీరు ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపక శక్తి కూడా అభివృద్ధి చెంది చదువులో బాగా రాణిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్ స్వప్న రమేష్ ప్రేమ్ కుమార్ రామయ్య యాకస్వామి రిషిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అన్నా-అక్క శిక్షణ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల లో కృత్రిమ మేధ(ఏఐ) డిజిటల్ లెర్నింగ్‌పై నిర్వహించిన రెండు రోజుల అన్నా-అక్క శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ శనివారం తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణలో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులకు అనుబోస్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.అవని మాస్టర్ ట్రైనర్‌గా హాజరై ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన కల్పించినట్లుగా చెప్పారు. వాస్తవ జీవిత సమస్యల పరిష్కారంలో ఏఐ డిజిటల్ అభ్యాసం ఉపయోగాలు మెషిన్ లెర్నింగ్ మోడల్ పనితీరు విధానం ఏఐ డీఎల్ ఎంఎల్ డీఎస్‌ల మధ్య తేడాలు, సి, సి ప్లస్ ప్లస్, జావా ప్రాథమిక అంశాలను వివరించినట్లుగా తెలిపారు. అలాగే కోడింగ్ అంటే ఏమిటి సురక్షిత ఇంటర్నెట్ కనెక్షన్ పబ్లిక్ వై-ఫై ప్రమాదాలు గోప్యత డిజిటల్ ముద్ర పాస్‌వర్డ్ ఖాతా భద్రత నకిలీ వెబ్‌సైట్లు స్పామ్ లింకులపై అవగాహన సైబర్ భద్రత సురక్షిత ఆన్‌లైన్ గేమింగ్ విద్యార్థుల నైతికత హక్కులు బాధ్యతలు తదితర అంశాలపై వివరించినట్లుగా పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన తరువాత విద్యార్థులు సెల్‌ఫోన్ల ద్వారా ప్రతి నెల ఆదాయం పొందే వివిధ విధానాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనుబోస్ కళాశాల కంప్యూటర్ సైన్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎన్. సుష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కె. సౌమ్య, వి.కళ్యాణి శిక్షణ ఇచ్చినట్లుగా వివరించారు. ఎండి.ఫిరోజ్ సాంకేతిక సహాయాన్ని అందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారులైన గణిత విభాగాధిపతి పి.అనురాధ, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.అనిత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.పూర్ణచంద్రరావు, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కె.వనజ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.మధు, డాక్టర్. సునీత, డాక్టర్ ఎన్. విద్యా ప్రవీణ, అంజని, అరుణ, వెంకట రమణ, లక్ష్మీనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ జ్యోతి, చక్రవర్తి, దిలావర్, సైదులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నట్లుగా పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నుండి టీఆర్పీలో చేరిన పగడోజు సంగీత




- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్లన్న.

**హైదరాబాద్, విశాలజ్యోతి:** నాగోలు ప్రాంతంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తున్న పగడోజు సంగీత తన పదవికి రాజీనామా చేసి, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో ఆమె తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పగడోజు సంగీతను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లన్న గారు మాట్లాడుతూ, తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా టీఆర్పీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ లక్ష్యంతో పార్టీలో చేరుతున్న ప్రతి నాయకుడిని స్వాగతిస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని అందుకే ప్రజలు ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వైపు వస్తున్నారని అన్నారు. పగడోజు సంగీత మాట్లాడుతూ, మల్లన్న గారి నాయకత్వంపై విశ్వాసంతోనే తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే ఈ వేదికలో భాగమవడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, నాయకురాలు మీనా, పావని, శ్రీనిధి పాల్గొన్నారు.

# మాస్టర్ ఇకే ఆధ్వర్యంలో గ్రామ సేవా యజ్ఞం



- శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో హెల్త్ క్యాంప్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో మాస్టర్ ఇకే ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గ్రామ సేవ యజ్ఞం నిర్వహించారు.

నాగయ్య గడ్డలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆయ ప్రాంగణంలో నిర్వహించిన గ్రామ సేవ యజ్ఞంలో మాస్టర్ ఇకే ఆధ్యాత్మిక సేవా సంస్థ కొత్త గూడెం బ్రాంచ్ ఫౌండర్లలో ఒకరైన రవిచంద్ర ఆధ్వర్యంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగ డప పద్మ వెంకటేశ్వర్లు దంపతులతో గ్రామ సేవ హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయంలో రామవరం వాసులకు వారి వారి శరీర రుగ్మతులను బట్టి కేస్ షీట్ (జబ్బుకు సంబంధించిన పత్రం) వివరంగా తయారు చేసి జబ్బులను బట్టి వారి దీర్ఘకాలిక శారీరక రుగ్మతులను బట్టి ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ఆరోగ్యనికి ఔషధ సేవ ముఖ్యం కాదని ఆరోగ్యానికి మూలము సరియైన ఆహారము విహారము అని పేర్కొన్నారు.

మనం తోటి వ్యక్తులతో అలాగే ప్రకృతితో వ్యవహరించే తీరు మన ఆరోగ్యానికి మూలమవుతుందన్నారు.

కాబట్టి అందరూ కూడా వారి వారి ఆహార వ్యవహారాలను ప్రవర్తనను సరిచేసుకున్నట్లయితే అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండగలరన్నారు.

ఆ తర్వాతే ఔషధ సేవ అని పేర్కొన్నారు. అనంతరం 100 మంది పేషంట్లకు ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్ర మంలో కొత్తగూడెం మాస్టర్ ఇకే ఆధ్యాత్మిక సేవా సంస్థ సభ్యులు జి.లత, ఆర్ రామారావు, కె.శ్రీనివాసరెడ్డి, కె.స్వామి, సౌజన్య, వీరమల్లు, పి.శ్రీధర్రావు, బి.కోటేశ్వరరావు, కె.కమల, నాగే శ్వరరావు, బివి చారి, ఎస్.మనోహర్ కుమార్, కే.శ్రీనివాస్, ఎండి ఫజల్, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ నిర్వాహకులు ఫణి కుమార్, పితాని అబ్బులు, జూపాక రమేష్, నజీర్, పాటి మోహ న్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం




- సింగరేణిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు పాఠశాల విధ్యార్థినీ విద్యార్థులతో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిఎం(క్వాలిటి) సిహెచ్. వెంకట రమణ, జిఎం(ఓసిపి) పి.ఎలిషా, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజేఎం మురళిధర రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్‌ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారిలు పాల్గొని ప్రసంగించారు. మన భారతదేశంలో పుట్టినటువంటి యోగా అంతర్జాతీయంగా గుర్తించబడి మానవాళికి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని యోగాని అన్ని దేశాలకు విస్తరించాలనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తముగా ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే నినాదం తో నిర్వహించుకుంటున్నామని దీని ద్వారా ప్రతీ వ్యక్తి యొక్క ఆరోగ్యం దాని వల్ల కుటుంబం కుటుంబం వల్ల సమాజం అందరూ శారీరకముగా మానసికముగా బాగుంటారని అన్నారు. గత 12 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ యోగాకు పూర్తి సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తోందని దీని కొరకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కూడా కేటాయించి యోగాను నిరంతరాయంగా ఆచరించడం కోసం యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని కార్మికులు కూడా యోగాను ఆచరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారు పిలుపునిచ్చారు. ఈ యోగా ఆచరణతో వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు పని సామర్థ్యం మెరుగవుతుందని తద్వారా ఉద్యోగుల కుటుంబాలకు కంపెనీకి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. యోగా వల్ల బీపీ మధుమేహం వంటివి నియంత్రణలో ఉంటాయని ముఖ్యంగా ఎక్కువ సేపు కూర్చుని పనిచేసే ఉద్యోగులు పని ఒత్తిడికి గురి అయ్యే వారు రోజుకు కనీసం 30 నిమిషాలపాటు యోగా సాధన చేయడం వల్ల పూర్తిస్థాయి ప్రయోజనం పొందుతారన్నారు. ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారిణి సీతాప్రసాద్ బృందంచే యోగాపై నృత్యం చేసి అందరికీ యోగపై అవగాహన కల్పించారు.

అనంతరం కార్యక్రమంలో భాగంగా అందరూ కలిసి యోగా ప్రతిజ్ఞ స్వీకరించి సామూహిక యోగాసనాలు వేశారు. జిఎం (పర్స నల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కు మార్ గారి అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగు లు, ఇతర అధికారులు, ఎస్ అండ్ పిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి మహిళా కళాశాల నర్సింగ్ కళాశాల విద్యార్థినులు యోగా మాస్టర్లు పా ల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన దమ్మపేట మండలంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. దమ్మపేట మండలం అక్కినేపల్లి గ్రామంలో చేపడుతున్న నాన్-క్యాడస్ట్రల్ సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియ భూముల హద్దుల గుర్తింపు రికార్డుల నమోదు విధానాలను అడిగి తెలుసుకుని పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం దమ్మపేట మండలం లింగంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1458లో కొనసాగుతున్న ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. అటవీ రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించి భూముల సరిహద్దుల నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ అక్కినేపల్లి గ్రామ పరిధిలో సుమారు 4,400 ఎకరాల విస్తీర్ణంలో ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే పనులు కొనసాగుతున్నాయని ప్రస్తుతం పనులు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వివరించారు. దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మ్యాప్ ద్వారా పరిశీలించి ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, సర్వే, సరిహద్దుల నిర్ధారణ అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు పనులకు ఎటువంటి అవరోధాలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఫారెస్ట్--రెవెన్యూ జాయింట్ సర్వే ద్వారా అటవీ రెవెన్యూ భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే భూసేకరణ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి మధు, దమ్మపేట తాసిల్దార్ రామ్ నరేష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రావు, సర్వేయర్ నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలకు కృషి చేయాలి



- ఏరియా జీఎం ఎం.షాలేం రాజు
- సింగరేణి ఏరియా ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాలజ్యోతి):** కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఉద్యోగులందరికీ జీఎంఎం.షాలేం రాజు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి దిశానిర్దేశాలతో సంస్థ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా శనివారం కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు విభాగాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్ ప్రాంగణంలో భారీ యోగా ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఏకాగ్రత ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు జీవన నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యవంతమైన చురుకైన జీవన విధానాన్ని కొనసాగించేందుకు యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా నిర్వహిస్తున్న ఈ యోగా కార్యక్రమాలు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి దోహదపడతాయని అన్నారు. యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించి శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సంస్థ ఉద్యోగుల సంక్షేమం ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించాలని సురక్షితమైన పని విధానాలను పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలితో ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఉద్యోగులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం.షాలేం రాజుతో పాటు ఎస్ఓ టు జీఎం ఎం.గోవిందరావు, ఏఐటీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాములు, ఐఎన్‌టీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, (సీఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మణ్, వివిధ విభాగాల అధిపతులు ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు అప్రెంటిస్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీటీడీ ఆర్డర్‌తో ఉపాధితో పాటు వెంకన్నకు సేవ



● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**విశాలజ్యోతి, అనంతపురం:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్డర్‌తో ఉపాధితో పాటు కలియుగ దైవం వెంకన్నకు సేవ చేసే అవకాశం నేతన్నలకు కలిగిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఆప్కో చరిత్రలో గతంలో ఎన్నడూ టీటీడీ ఆర్డర్ రాలేదని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని తెలిపారు. క్వాలిటీతో కూడిన చేనేత వస్త్రాలను టీటీడీకి సరఫరా చేయాలని, 45 రోజుల్లోనే చెల్లింపులు చేస్తామని మంత్రి సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆప్కో చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆర్డర్ వచ్చిందన్నారు. గతంలో తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ మాత్రమే టీటీడీకి చేనేత వస్త్రాలను సరఫరా చేసేదన్నారు. కూటమి ప్రభుత్వం జోక్యంతో ఆప్కోకు టీటీడీ ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఎనిమిది రకాలైన చేనేత, సిల్క్ వస్త్రాలను సరఫరా చేయాలని టీటీడీ నుంచి ఆర్డర్ వచ్చిందన్నారు. మగ్గం మీద నేసే ఉత్తరీయం వస్త్రాలు, 5.50 మీటర్ల పట్టు చీరలు, 6 గజాల పట్టు చీరలతో పాటు పవర్ లూమ్ మీద నేసే సిల్క్, పాలిస్టర్ దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు తదితర వస్త్రాలను టీటీడీకి సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. క్వాలిటీతో కూడిన వస్త్రాలకు మాత్రమే టీటీడీ అనుమతిస్తుందన్నారు. ఈ ఎనిమిది రకాల వస్త్రాలను పంపిణీ చేసిన 45 రోజుల తరవాత ఆప్కో ద్వారా చెల్లింపులు చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన చేనేత సంఘాల ప్రతినిదులు ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. టీటీడీ ఆర్డరే కాకుండా ఇతర సంక్షేమ శాఖల నుంచి కూడా త్వరలో ఆర్డర్లు రానున్నాయన్నారు. నేతన్నలకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. టీటీడీ వస్త్రాల సరఫరాతో నేతన్నలకు ఉపాధితో పాటు వెంకన్నకు సేవ చేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు.

చేనేత, జౌళి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, టీటీడీకి నాణ్యత కలిగిన వస్త్రాలను సరఫరా చేయాలని, లేకుంటే తిరస్కరిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుకొస్తే, టీటీడీ ఆర్డర్ ప్రకారం వస్త్రాల సరఫరాకు అవకాశమిస్తామన్నారు. ఏయే వస్త్రానికి ఎంతమేర టీటీడీ ధర చెల్లించ నుందో కమిషనర్ రేఖారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేయూలో ఘనంగా యోగాసన పోటీలు



● 70 సూర్యనమస్కారాలతో అభినవ నేతాజీ అద్భుత ప్రదర్శన

● యోగాసన పోటీల్లో కేయూ విద్యార్థుల విశేష ప్రతిభ

**కేయూ క్యాంపస్, విశాలజ్యోతి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ డీన్, విద్యార్థి వ్యవహారాల కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటలకు జువాలజీ విభాగం ఆవరణలో యోగాసనాల పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. యూనివర్సిటీకి అనుబంధ కళాశాలలు, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ యోగ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా సూర్యనమస్కారాలు, వివిధ క్లిష్ట యోగాసనాలను అత్యంత నైపుణ్యంతో ప్రదర్శించి నిర్వాహకుల ప్రశంశలు అందుకున్నారు. సూర్యనమస్కారాల పోటీల్లో పురుషుల విభాగంలో ఇంజనీరింగ్ కాలేజీ ఈ.ఈ.ఈ విభాగానికి చెందిన ఏ. అభినవ నేతాజీ వరుసగా 70 రౌండ్ల సూర్యనమస్కారాలు చేసి మొదటి స్థానం సాధించగా, యూనివర్సిటీ కామర్స్ కాలేజీకి చెందిన రామ్ కిరణ్ 53 రౌండ్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో జీ. లక్ష్మీ ప్రసన్న (యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల) 30 రౌండ్లతో ప్రథమ స్థానం, టి. రచన (సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం) 25 రౌండ్లతో ద్వితీయ స్థానం, కె. సౌపర్ణిక (యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల) 15 రౌండ్లతో తృతీయ స్థానం సాధించారు. యోగాసనాల ప్రదర్శన విభాగంలో అభినవ్ తేజ మరియు రామ్ కిరణ్ ఒక్కొక్కరు 20 క్లిష్టమైన యోగాసనాలను అవలీలగా ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. వీరు బకాసన, వృక్షాసన, వృశ్చికాసన, పద్మబకాసన, పశ్చిమోత్తానాసన, మయూరాసన, గర్భాసన, కుక్కుటాసన, చక్రాసన, ఏకపాద చక్రాసన, తితిభాసన, కౌండిన్యాసన, హనుమానాసన, శీర్షాసన, పద్మ శీర్షాసన, భూమాసన, పూర్ణ శలభాసన తదితర క్లిష్ట ఆసనాలను అత్యంత సమర్థవంతంగా ప్రదర్శించి యోగాలో తమ నైపుణ్యాన్ని చాటిచెప్పారు. ఈ పోటీల విజేతలకు 2026 జూన్ 21న కాకతీయ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకల్లో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు డీన్, విద్యార్థి వ్యవహారాల కార్యాలయం తెలిపింది. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అదే కార్యక్రమంలో పాల్గొనిన ధృవపత్రాలు అందజేయబడతాయని పేర్కొంది. యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని యోగాసన పోటీల కో ఆర్డినేటర్స్, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్స్ డా నిరంజన్, డా రాదికలు విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ బోధన అని





● నోడల్ అధికారి షేక్ సలాం.

● పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన నోడల్ అధికారి

**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన నోడల్ ఆఫీసర్ షేక్ సలాం. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం మాట్లాడుతూ అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని. ఇక్కడ చదివే విద్యార్థులకు ఉత్తమమైన బోధన ఉంటుందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. శనివారం తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు అదృష్టవంతులని వారు అన్ని రంగాలలో ఎదిగే విధంగా అధ్యాపకులు కృషి చేస్తారని తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సంవత్సరం తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు వచ్చాయని అలాగే అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అధ్యాపకులు చక్కని బోధనతో పాటు సమిష్టిగా కృషి చేస్తూ కళాశాల అభివృద్ధి కోసం అడ్మిషన్ల పెంపు కోసం కృషి చేయడం అభినందనీయమని షేక్ సలాం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ అడ్మిషన్ల సంఖ్య మరింత పెంచే విధంగా విద్యార్థులు అధ్యాపకులకు సహకరించాలని సూచించారు. నిరుపేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వశీ ఉపకార వేతనాలు ఇస్తోందని ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన జరుగుతుందని విద్యార్థులు కూడా రెగ్యులర్గా కళాశాలకు వచ్చి చక్కని ఉత్తమ విద్యార్థులుగా రానించి తల్లితండ్రుల కలలు నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్, వీరేశం, మల్లేశం, శ్రీకాంత్, సతీష్ చంద్ర, శ్రీనివాస్, సరస్వతి, మనీష, శ్రీకాంత్, హారిక కళాశాల సిబ్బంది నర్సయ్య, సోటేరియా, లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపవాసం తర్వాత 'ఫ్రూటీ' తాగిన వ్యక్తి.. అస్వస్థతకు గురై మృతి



**చండీగఢ్:** ఒక వ్యక్తి ఉపవాసం ఉన్నాడు. ఆ తర్వాత 'ఫ్రూటీ' తాగాడు. వెంటనే అతడికి వాంతులు మొదలయ్యాయి. తీవ్ర కడుపునొప్పితో బాధపడిన ఆ వ్యక్తి ఆరోగ్యం వేగంగా క్షీణించింది. పలు ఆసుపత్రులకు తరలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మరణించాడు. (man dies after consuming Frooti) హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. హనుమాన్ నగర్ ప్రాంతంలో నివసించే 33 ఏళ్ల అంకుష్, గురువారం రాత్రి ఉపవాసం ఆచరించాడు. ఆ తర్వాత తన కుటుంబ సభ్యులతో కలిసి 'ఫ్రూటీ' తాగాడు. కాగా, ఆ పానీయం తాగిన వెంటనే అంకుష్‌కు వాంతులు మొదలయ్యాయి. అలాగే తీవ్రమైన కడుపు నొప్పితో అతడు బాధపడ్డాడు. కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు, అంకుష్ పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఫరీదాబాద్‌లోని బాద్షా ఖాన్ సివిల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడకు తరలించగా మెరుగైన చికిత్స కోసం ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.

మరోవైపు కుటుంబ సభ్యులు మరో ఆసుపత్రికి తరలిస్తుండగా అంకుష్ పరిస్థితి మరింత విషమించింది. మార్గ మధ్యలోనే అతడు మరణించాడు.సర్వోదయ ఆసుపత్రికి తరలించినప్పటికే అంకుష్ మరణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు.

ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అంకుష్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించిన తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే అతడి మరణానికి గల ఖచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీస్ అధికారి వెల్లడించారు.

## రాజ్యాధికార సమరభేరి సభకు ఆహ్వానం




● ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లకు ఆహ్వాన పత్రిక అందజేత .

**హైదరాబాద్, విశాలజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జులై 5వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఉస్మానియా విశ్వవిద్యాలయం బయో మెడకల్ ఇంజనీరింగ్ శాఖకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కోరే కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులకు ఆహ్వాన పత్రిక అందించి సభకు రావాలని కోరిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళ అధ్యక్షురాలు పటేల్ వనజక్క. ఈ కార్యక్రమంలో క్యూ న్యూస్ సుదర్శన్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బిక్షపతి గౌడ్, మీనా, పావని, పిఆర్‌ఓ శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ సేవలు విస్తరించాలి



● ఎం. సి.హెచ్. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. సాజిదా


**వరంగల్ , విశాలజ్యోతి:** వరంగల్ నగరంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం సందర్శించాన ఎం.సి.హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాజిదా. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రిపోర్టులను రికార్డులను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ..... మాత శిశు సంరక్షణ అనేది గర్భధారణ సమయం ప్రసవం ప్రసవాంతరము కాలంలో మహిళల ఆరోగ్యం నవజాతి శిశువుల ఆరోగ్యాన్ని రక్షించే ఒక ముఖ్యమైన వైద్య విభాగమని గర్భిణీ స్త్రీలకు పుట్టబోయే బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి మాతా శిశు మరణాలను తగ్గించాలని తెలిపారు. గర్భధారణ సమయంలో జాగ్రత్తలు, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని, ఆసుపత్రి ప్రసవాలు అత్యవసర సేవలు నవజాత శిశు సంరక్షణ తల్లిపాలు, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పర్యవేక్షణ తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎం. సి.హెచ్. ప్రోగ్రాం అధికారి డాక్టర్. సాజిదా అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ టి. భరత్ కుమార్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ జన్ను కోర్నెల్ ,ఫార్మసీ ఆఫీసర్ సంఘ అనిల్ కుమార్, అకౌంటెంట్ స్వర్ణలత , ఏఎన్ఎంలు జ్యోతి, అమృత, అశ్విని, సుల్తానా, ఎం.ఎన్.ఓ. కె.కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత్-పాక్ సరిహద్దు వద్ద.. ఏకే-47 రైఫిల్, 25 పిస్టల్స్ స్వాధీనం




**చండీగఢ్:** భారత్–పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో భారీగా ఆయుధాలు లభించాయి. సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), పోలీసులు కలిసి సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఒక కారు నుంచి ఏకే–47 రైఫిల్, 25 పిస్టల్స్‌తో సహా 26 అత్యాధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. (AK-47 Rifle, 25 Pistols Seized) పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఈ సంఘటన జరిగింది. భారత్–పాక్ సరిహద్దు సమీపంలో డ్రోన్ ద్వారా ఆయుధాలు జారవిడిచినట్లు బీఎస్ఎఫ్‌కు సమాచారం అందింది. కాగా, బీఎస్ఎఫ్, స్టేట్ స్పెషల్ ఆపరేషన్స్ సెల్ పోలీసులు కలసి ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఒక అనుమానిత కారును అడ్డుకుని తనిఖీ చేశారు. ఏకే 47 రైఫిల్, 25 పిస్టల్స్‌తో సహా 26 అత్యాధునిక ఆయుధాలు, 368 లైవ్ కాట్రిడ్జ్‌లు, 48 మ్యాగజైన్‌లు, అమెరికాలో తయారైన ఒక బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆ కారులో ఉన్న అమృత్‌సర్‌లోని రూప్‌నగర్ కాలనీకి చెందిన నిందితుడు రోహన్ ఖోస్లాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్ట్రేలియాకు చెందిన సహచరుడి ఆదేశాల మేరకు నిందితుడు ఈ చర్యకు పాల్పడినట్లు తెలిసిందని పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌరవ్ యాదవ్ తెలిపారు.

# మిర్యాలగూడ సజీవ దహనం కేసులో బిగ్ ట్విస్ట్ !



● పక్కా ప్లాన్‌తో మర్డర్

● పోలీస్ విచారణలో వెలుగు చూసిన నిజాలు

● అదుపులో ప్రధాన నిందితుడు శిరీష్ కుమార్

**మిర్యాలగూడ, జూన్ 20:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని కలాల్‌వాడలో ఈ నెల 5న జరిగిన ముగ్గురు సజీవ దహనం కేసులో బిగ్ ట్విస్ట్ వెలుగు చూసింది. షార్ట్‌సర్క్యూట్‌తో సిలిండర్ పేలి ముగ్గురు సజీవ దహనం జరిగిందని తొలుత భావించిన పోలీసులు దర్యాప్తులో కొత్త మలుపు తిరిగింది. పక్కా ప్లాన్‌తోనే మర్డర్ జరిగిందని పోలీసుల విచారణలో నిజాలు తెలిసినట్లు సమాచారం. ఈ మేరకు ప్రధాన నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కేసుపై నేడో రేపో పోలీసులు వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. కాగా ఈ నెల 5న కలాల్ వాడలో సిలిండర్ పేలుడు సంఘటనలో అమ్మమ్మ వనం చంద్రకళ, మనుమడు లక్ష్మణ్, మనుమరాలు ప్రణీత సజీవ దహనమయ్యారు. ఈ కేసును ఘటన వద్ద దొరకిన ఆధారాలు, కుటుంబ బంధువుల నేపథ్యం పరిశీలించగా పక్కా ప్లాన్‌తో హత్య జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. చంద్రకళ కూతురు ధనమ్మ భర్త గతంలో చనిపోగా శిరీశ్‌కుమార్‌తో రెండవ వివాహం చేసుకుంది. అతడితో కుటుంబ కలహాలు, వ్యక్తిగత విభేదాల కారణంగా అతడిని వదిలేసి ధనమ్మ పూణెలో కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. చంద్రకళ, లక్ష్మణ్, ప్రణీతను హతమారిస్తే తనకు అడ్డు ఉండదని భావించిన శిరీశ్‌కుమార్ పక్కా ప్లాన్‌తో హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. గత నెల రోజులుగా అతడి కదలికలు, ఫోన్ కాల్ డేటా, అన్ని ఆధారాలు సేకరించిన తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 5న చంద్రకళ, లక్ష్మణ్, ప్రణీత నిద్రిస్తున్న సమయంలో ధనమ్మ రెండవ భర్త శిరీష కుమార్ ఇంట్లోకి వెళ్లి గ్యాస్ లీక్ చేసి మంటపెట్టి బయటి నుండి గడియపెట్టి పారిపోయినట్లు, దీంతో వారు బయటకు వచ్చేందుకు అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ప్రస్తుతం శిరీషకుమార్‌ను అదుపులోకి తీసుకుని లోతుగా విచారిస్తున్నట్లు సమాచారం. ఈ కేసు వివరాలను త్వరలోనే పోలీసులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# హార్ముజ్ జలసంధిని మళ్లీ మూసేసిన ఇరాన్.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులే కారణం



ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. హార్ముజ్ జలసంధిని మరోసారి మూసివేసింది. అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇరాన్ మళ్లీ హార్ముజ్‌ను మూసేసింది. దీనికి కారణం ఇజ్రాయెల్. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడమే ఇందుకు కారణం. శనివారం కూడా దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడిచేసింది. అమెరికాతో కుదుర్చుకున్న శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఇజ్రాయెల్ దాడులు చేసినందుకే హార్ముజ్‌ను మూసేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ జాయింట్ మిలిటరీ టాప్ కమాండ్ అయిన ఖతమ్ అల్ అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ప్రకటించింది. అంతేకాదు.. ఇజ్రాయెల్ చర్యలపై ఇది ప్రాథమిక స్పందన మాత్రమే అని, ఇకపై దాడులు ఆపకుంటే, పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇంకా కఠిన చర్యలు తీసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. దాడులు కొనసాగితే తీవ్ర పరిణామాలుంటాయని వార్నింగ్ ఇచ్చింది. ఈ నిర్ణయం ప్రపంచానికి షాకింగే. ముఖ్యంగా పశ్చిమాసియాపై ఇరాన్ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇరాన్ నిర్ణయంతో అక్కడి నౌకల కదలికలు నిలిచిపోయాయి. లెబనాన్‌పై శనివారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 16 మంది మరనించారు. వీరిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇంతకుముందే శుక్రవారం ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అటు అమెరికా, ఇరాన్ మధ్య, ఇటు లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ.. ఇజ్రాయెల్ శనివారం డ్రోన్లతో దాడి చేయడం సంచలనంగా మారింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులపై అమెరికా కూడా అసహనం వ్యక్తం చేస్తోంది. శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత కూడా దాడులు చేయడాన్ని తప్పుబడుతోంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు కీలక సూచన చేశారు. నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నెతన్యాహు తనకు చాలా మంచి మిత్రుడు అని, అయితే, ఆయన చర్యలను అడ్డుకోక తప్పదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తాజాగా హార్ముజ్‌ను మూసేస్తూ ఇరాన్ తీసుకున్న నిర్ణయంపై అమెరికా ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఎమ్మార్వోల ద్వారానే ఎస్సీలకు కుల సర్టిఫికెట్ అందించాలి



**జై నూర్ :** ఎస్సీలకు ఎమ్మార్వో ద్వారానే కుల ధృవీకరణ పత్రాలను( Caste certificate S ) అందించాలని మాంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు మొహాలే దత్త కోరారు. ఈ మేరకు శనివారం అసిఫాబాద్ ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లేందుకు అవసరమయ్యే పత్రాలు అందజేసినా కూడా ఆర్డీవో కార్యలయం నుంచి వచ్చేసరికి తీవ్ర జాప్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిబంధన మేరకు రెండు గెజిటెడ్ ఆఫీసర్ల సంతకాలు, వ్యక్తిగత బాండ్ పేపరు, ఆధార్ కార్డు , రేషన్ కార్డు, రెసిడెన్సి సర్టిఫికెట్ సహా పలు పత్రాలను ఎమ్మార్వో కార్యాలయానికి అందించిన తరువాత అక్కడి నుంచి ఆర్డీవో కార్యాలయాలకు చేరుకుని విద్యార్థులకు సర్టిఫికేట్లు అం దేందుకు 15 రోజుల సమయం పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యను గుర్తించి ఎమ్మార్వోల ద్వారానే కుల ధృవీకరణ పత్రాలను అందించాలని కోరారు.

# రైతు బంధు ప్రభుత్వం పోయి రాబందు ప్రభుత్వం వచ్చింది కేటీఆర్



**ఆదిలాబాద్:**ఆదిలాబాద్‌రాష్ట్ర ప్రభుత్వం పంటలు రైతుల నుంచి కోటాకు మించి కొను గోలు చేయబోమన్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండి పడ్డారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమా వేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పండిన ప్రతి గింజ కూడా కొన్నదని.. పంటలు కొనబోమని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకునే దాకా పోరాటం చేస్తామనన్నారు. 15 రోజుల కింద ప్రతి గింజ కొంటానన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చిండు. ఇక రైతన్నల పంటలు కొనబోమని క్యాబినెట్ సమావేశం పెట్టి మరి నిర్ణయం తీసుకు న్నారు. ఇకపై కేంద్రం నిర్ణయించిన నెలకే కొంటాము కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు అద నంగా కొనబోదని చెప్పిందన్నారు. కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ రైతన్న దగ్గరికి ప్రతి గ్రామానికి తీసుకుపోవాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చా రు.మంత్రు లంతా ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం పెట్టుకొని రైతన్నలకు శాపం లాంటి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇకపైన తెలంగా ణలో పంటలు కొనబోమని రేవంత్ రెడ్డి తీసు కున్న నిర్ణయం మొత్తం రైతాంగానికి శాపంగా మారబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రభుత్వం ఇక్కడి నుంచి గింజలు కొనదట, వడ్లు కొనదట. రైతులు పండించే జొన్నలు, శనగలు కూడా కొనదట. మోదీ ప్రభుత్వం ఎంత కొనమంటే అంతే కొంటా రట. అంటే ఎకరానికి 40 క్వింటాళ్ల వడ్లు పండించినా, రేపు మోదీ ప్రభుత్వం కోటా 10 క్వింటాళ్లే అని చెబితే, అంతే కొనుగోలు చేస్తారట.

**కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి..**

మిగిలిన 30 క్వింటాళ్లు బయట అమ్ముకోవాల్సి వస్తుంది. నిన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదే. నేను రైతులకు ఒకటే పిలుపు ఇస్తున్నాను.. అధికారులపై కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. మీరు ప్రకటించిన బోనస్ ఎక్కడ పోయిందని అడగాలి. మీరు హామీ ఇచ్చిన కొనుగోలు కేంద్రాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలి.మీ ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.రైతుల పంటలు కొనబోమన్న రేవంత్ రెడ్డిని మేము వదిలిపెట్టమని హెచ్చరించారు. 15 రోజుల క్రితం నువ్వే కదా 'చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం' అని చెప్పింది. ఈరోజు ఏమైంది.. 'మోదీ మెడలు వంచుతా, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా' అని గొప్పలు చెప్పావు. ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నావు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. ఆదిలాబాద్‌లో కూడా బీజేపీ ఎంపీ ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో, ఈ 16 మంది ఎంపీలకు కూడా అంతే బాధ్యత ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా మోదీ ప్రభుత్వం "మేము వడ్లు కొనము" అని చెప్పినప్పుడు, మొత్తం మంత్రివర్గంతో కలిసి మేమంతా ఢిల్లీకి వెళ్లామన్నారు. కేసీఆర్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరం ధర్నా చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, వడ్లు కొనుగోలు చేసేలా చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు.

# శిల్పారామాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వవద్దు

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**మహబూబ్ నగర్ :** బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌కు దీటుగా శిల్పారామాన్ని( నిర్మాణం చేశామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శిల్పారామాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వ వద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శిల్పారామాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులతో పాటు చేనేత కార్మికులకు తక్కువ ధరతో ఇవ్వాలని శిల్పారామాన్ని నిర్మాణం చేమమని వెల్లడించారు.మధ్యతరగతి ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్లు తక్కువ ధరతో ఇవ్వాలని కన్వెన్షన్ హాల్ నిర్మాణం, చిన్న పిల్లల పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పనులు ఎందుకు నిలిచిపోయాయో మంత్రి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శిల్పారామం టూరిజం ప్రాపర్టీ కానప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ప్రైవేట్ వ్యక్తులకు ఎలా లీజ్‌కు ఇస్తారని ప్రశ్నించారు.చెరువు కట్టల మీద ముడా నిధులతో షాపుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. రెవెన్యూ యాక్ట్ కింద అధికారుల నుంచి రికవరీ చేయిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు నిర్వహణ చేయడానికి సాధ్యం కాకుంటే మహిళా సంఘాలకు, కుల వృత్తుల వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు జ్యోతి, సత్యం, నవకాంత్, ఈశ్వరయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు జహంగీర్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, సాయిలు, క్రాంతి తదితరులు ఉన్నారు.

# ప్రతి గింజను కొనేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యస్ రాజేందర్ రెడ్డి అన్నారు. పండించిన ప్రతి గింజను కొనేంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వెల్లడించారు.శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వరి, మొక్కజొన్న, పప్పులు, నువ్వులు, చిరుధాన్యాలు సహా అన్ని పంటలకు సరైన ధర ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి ఉద్యమం చేస్తుందని స్పష్టం చేశారు. పంజాబ్‌ను తలదన్నే స్థాయిలో పంటలు పండించి ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరొందిన తెలంగాణ రైతాంగం, ప్రస్తుతం కరెంట్, ఎరువులు, నీటి కొరతతో ఇబ్బందులు పడుతోందని పేర్కొన్నారు.

# ఇసుక మాఫియా బెదిరింపులపై బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**మాగనూరు :**అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే అంతుచూస్తామని బెదిరించిన ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కృష్ణా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పటేల్ మీడియా తో మాట్లాడుతూ కృష్ణా మండలంలోని గురుజాల్, వాసునగర్, టైరోడ్ మూడుమాల్ సమీపంలోని కృష్ణానదిలో రాత్రి వేళల్లో అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తరలింపు నిత్యం జోరుగా కొనసాగుతుందని ఆరోపి ంచారు.పోలీస్, రెవెన్యూ అధికారుల అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఓ మంత్రి అండదండలతో నిత్యం 50 నుంచి 100 ట్రిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక కర్ణాటకకు తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుకను అడ్డుకున్న వారిని ఇసుక మాఫియా బెదిరించడంతో పాటు భౌతికదాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. బెదిరిం పులకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేశామని శివరాజ్ పటేల్ వెల్లడించారు.

# ప్రియుడితో ఏకాంతంగా ఉన్నప్పుడు ఏడుస్తున్నాడని రెండేళ్ల కొడుకును చంపేసిన తల్లి



**సిద్దిపేట:** జిల్లాలో దారుణం జరిగింది. ప్రియుడితో ఏకాంతంగా గడిపేందుకు అడ్డొస్తున్నాడని రెండేళ్ల కొడుకునే ఓ కన్నతల్లి హత్యచేసింది. ఫిట్స్ వచ్చి చనిపోయాడని అందర్నీ నమ్మించింది. కానీ తండ్రికి అనుమానం రావడంతో 20 రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చిం ది.వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా జగదే వ్పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి క్యాబ్ డ్రైవర్. భార్య జ్యోతి, రెండేళ్ల కుమారుడు హరికృష్ణతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో జ్యోతి నవీన్ అనే వ్యక్తితో అక్రర సంబంధం పెట్టుకుంది. భర్త లేని సమయంలో ప్రియు డిని ఇంటికి పిలుచుకునేది. ఇలా వాళ్లిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో బాబు తరచూ ఏడుస్తుండటంతో నవీన్ చిరాకు పడ్డా డు. ఈ క్రమంలోనే నీ కొడుకు నాకు నచ్చ లేదు.. వాడిని చంపేద్దామని జ్యోతితో చెప్పా డు. అందుకు జ్యోతి కూడా ఓకే చెప్పింది. దీంతో ఇద్దరూ కలిసి ఏడుస్తున్న బాబును.. క్రూరంగా నేలకేసి కొట్టి చంపారు.బాబు చనిపోయిన తర్వాత నాటకమాడిన జ్యోతి.. భర్త స్వామి ఇంటికి రాగానే అక స్మత్తుగా ఫిట్స్ వచ్చి బాబు చనిపోయాడని ఏడ్చింది. భార్య మాటలు నమ్మిన స్వామి.. నిజమేనని భావించి.. అదే రోజు రాత్రి మృతదేహాన్ని స్వగ్రామమైన తీగుల్ తీసుకెళ్లి ఖననం చేశాడు. కానీ కొద్ది రోజుల తర్వాత భార్య ప్రవర్తనలో తేడా రావడంతో స్వామికి అనుమానం మొదలైంది. పైగా ఇంట్లో రక్తపు మరకలు కనబడటంతో అది కాస్త బలపడింది.

దీంతో తన కొడుకు మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారించగా.. జ్యోతి నేరం అంగీకరించింది. .

# కాంగ్రెస్ ప్రకటనను నిరసిస్తూ బీఆర్ఎస్ రాస్తారోకో



**జయశంకర్ భూపాలపల్లి :** కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే ధాన్యం కొనుగోలుచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని నిరసిస్తూ భూపాలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో , ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, రాష్ట్ర యూత్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఎలాంటి ఆంక్షలు లేకుండా, కేంద్రం తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎరువుల యాప్‌ను పక్కనపెట్టి నేరుగా రైతులకు ఎరువులు అందించాలన్నారు. ఇప్ప టి వరకు వర్షాలు లేకపోవడంతో ఆం దోళ నలో ఉన్న రైతులకు ప్రభుత్వం సూచించిన పంటలే వేయాలని చెప్పడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

# కట్లపాముతో పరాచకాలు

## బొటనవేలిపై కాటేయడంతో మృతి



**హైదరాబాద్ :** స్నేహితులను భయపెట్టాలని ఓ వ్యక్తి చేసిన పిచ్చి పని అతని ప్రాణాలను బలితీసుకుంది. ఫామ్‌హౌస్‌లో కనిపించిన కట్లపాము పిల్లను చేతిలో తీసుకుని పరచకాలు ఆడటంతో.. అది కాటువేసింది. దీంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన నవాబ్ జయ్యద్ ఖుమైద్ మొహిద్దీన్ (30) ఒక వ్యాపారవేత్త. తన స్నేహితులతో కలిసి ఇటీవల మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. వారితో సరదాగా గడుపుతున్న సమయంలో అక్కడకు ఒక కట్లపాము పిల్ల వచ్చింది. దాన్ని చూడగానే నవాబ్ దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు. ఆ పాముతో తన స్నేహితును భయపెట్టాలని అనుకున్నాడు. ఆ కట్ల పాముతో ఆటలు ఆడుతూ స్నేహితులను భయపెట్టబోయాడు. కానీ ఇంతలో కుడి చేతి బొటనవేలుపై కాటేసింది.చిన్న పాము కదా.. పెద్దగా ప్రమాదం ఉండదని వాట్ లైట్ తీసుకున్నాడు. స్నేహితుల ముందు నవ్వుకుంటూ.. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, చికిత్స అవసరం లేదని స్నేహితులతో చెప్పుకొచ్చాడు. కానీ చిన్నదైనా, పెద్దదైనా కట్లపాము విషం అత్యంత ప్రమాదకరమేని అతను తెలుసుకోలేకపోయాడు. ఇంకేముంది.. కొద్దిసేపట్లోనే కట్ల పాము విషం నవాబ్ శరీరంపై ప్రభావం చూపడం మొదలుపెట్టింది. ముందుగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. క్రమంగా ఆరోగ్యం కూడా క్షీణించింది. దీంతో ఆందోళన చెందిన స్నేహితులు నవాబ్‌ను వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే విషం శరీరం మొత్తం పాకడంతో నవాబ్ కన్నుమూశాడు. కాగా, దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

# ఇది ప్రజా పాలన కాదు ప్రజలను హింసించే పాలన రేవంత్ సర్కార్ వైఫల్యాలపై కేపీ వివేకానంద ఫైర్



**కుత్బుల్లాపూర్, జూన్ 20:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలను నానాయాతన పెడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ చింతల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేపీ వివేకానంద మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది పేరుకే ప్రజాపాలన.. వాస్తవానికి ప్రజలను హింసించే పాలనగా సాగుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు.కసీఆర్ పాలన స్వర్ణయుగం– రేవంత్ పాలన నరకంగా, పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చారని కేపీ వివేకానంద తెలిపారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకున్నారని కొనియాడారు. సకాలంలో విత్తనాలు, యూరియా అందించడమే కాకుండా, సమయానికి 'రైతు బంధు' డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో వేసి, పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతకు బంగారు బాట వేశారని పేర్కొన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి రాక్షస పరిపాలనలో రైతులంతా హింసను అనుభవిస్తున్నారని, రైతులకు నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి విత్తనాలు లేవు, యూరియా కోసం రైతులు రోడ్లపై పడిగాపులు కాస్తూ యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పేరు మార్చి రైతు భరోసా అని పెట్టారని.. కానీ అది భరోసా కాదు.. రైతు మోసం అని అన్నారు. రైతు భరోసా కింద ఒక్క రైతుకు కూడా డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు.

# రైతాంగాన్ని వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ :** రైతాంగాన్ని అన్ని రకాలుగా వంచించిన కాంగ్రెస్ సర్కార్ కు పాలించే అర్హత లేదని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి , గంగుల కమలాకర్ , ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రైతు డిక్లరేషన్ ను రాహుల్ గాంధీ జన్మదినం రోజున ఉరి వేశారని ఆరోపించారు.వడ్ల కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు.2020 లో బీఆర్ఎస్ గరిష్టంగా 92 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేశామని వెల్లడించారు. యూరియా పై ఆంక్షలు పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయింది. ఇప్పుడు పంట మార్పిడి ఎలా చేస్తారని ప్రశ్నించారు.యాసింగి ధాన్యానికి ఇంత వరకు బోనస్ ఇవ్వలేదు.ఇప్పుడేమో 7 రకాల వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటు న్నారని వివరించారు. ఎక్కువ దిగుబడి వచ్చే సాగుబడిని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన కొత్త రకం వడ్లకు ఎకరానికి 10 క్వింటాల్ ధ్యానం తక్కువగా వస్తుందని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల వడిసి పట్టుకోవాలని కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని అనుకున్నారని వెల్లడించారు.పాలమూరు రంగారెడ్డి 95 శాతం పూర్తి అయింది.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

# “రాత్రి ఇద్దరం వైన్ తాగాం ఉదయం లేచే సరికి అంతా జరిగిపోయింది” రాధా గాయత్రి భర్త శ్రీచరణ్




**విజయనగరం:** తన భార్య రాధా గాయత్రి మరణానికి తనకు ఎలాంటి సంబంధం లేదని.. పోస్టుమార్టం నివేదికలో అన్ని నిజాలు తెలుస్తాయని అన్నారు. తామిద్దరం ఇష్టపడి పెళ్లి చేసుకున్నామని.. ఒకరిపై ఒకరికి ఇష్టం లేకుంటే, విభేధాలు ఉంటే ముస్సోరి ఎలా వెళ్తామని ప్రశ్నించారు. రాధా గాయత్రి తల్లిదండ్రులు కుమార్తెను కోల్పోయిన బాధలో ఏవేవో మాట్లాడుతున్నారని.. వారు తనకు తల్లిదండ్రులతో సమానమని అన్నారు. భర్తగా బాధ్యత ప్రకారం మరణానంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు సింహాచలం వచ్చినట్లు తెలిపారు. తప్పు చేస్తే తాను ఎందుకు ఇక్కడ ఉంటానని అన్నారు. ఘటన జరిగిన రోజు రాత్రి ఇద్దరం కలిసి వైన్ తాగామన్న శ్రీచరణ్.. ప్యాకేజీలో భాగంగా హోటల్ సిబ్బంది వైన్ అందించినట్లు తెలిపారు. తెల్లారి లేచి చూసే సరికే అంతా జరిగిపోయిందని అన్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాత నిజాలు తెలుస్తాయని,అప్పటి వరకు తానేమీ మాట్లాడదలుచుకోలేదన్నారు శ్రీచరణ్. టెకీ రాధా గాయత్రి మిస్టరీ డెత్.. భర్త సైకో అంటూ తల్లిదండ్రులు ఆరోపణలుమరోవైపు విజయనగరం జిల్లాలోని మామిడిపల్లికి చెందిన రాధా గాయత్రికి 2015 నవంబర్ నెలలో విశాఖపట్నానికి చెందిన శ్రీచరణ్‌తో వివాహం జరిగింది. దంపతులు ఇద్దరూ కలిసి ఇటీవల విహార యాత్ర కోసం ఉత్తరాఖండ్‌లోని డెహ్రా డూన్ వెళ్లారు. అక్కడ హోటల్ గదిలో ఆమె విగత జీవిగా కనిపించడం సంచలనం రేపిం ది. అయితే రాధా గాయత్రి మరణానికి తమ అల్లుడే కారణమని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శ్రీచరణ్ సైకో అని తమ కుమార్తెనుబలి తీసుకున్నాడని వాపోతున్నాపు. నిత్యం వేధింపులు, మానసిక ఒత్తిడితోనే తమ కుమార్తె చనిపోయిందంటున్నారు.


# అన్నదాత సుఖీభవ పథకం ఒక్కో రైతుకు రూ.26 వేలు తెరపైకి కొత్త డిమాండ్





**ఆంధ్రప్రదేశ్:** కంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని.. అధికారంలోకి వచ్చాక ఈ విషయంలో మడతపేచీ పెట్టారని షర్మిల విమర్శించారు. తామే ప్రతి రైతుకు 20 వేలు ఇస్తామని, కేంద్రం ఇచ్చేది బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం రైతులకు చేసిన తీరని అన్యాయమని మండిపడ్డారు. రైతులపై కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే., పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 6 వేలను జత చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతి రైతుకి 20 వేలు ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు సైతం అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని.. లేని పక్షంలో ఇచ్చిన మాట తప్పినందుకు రైతులకు క్షమాపణలు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.“అన్నదాత సుఖీభవ కాదు దుఃఖిభవ. మూడో ఏడాది సైతం రైతులకు మోసమే.పెట్టుబడి సాయాన్ని చంద్రబాబు మొక్కుబడి చేశారు. రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని అరకొర విధింపులతో మమ అనిపిస్తున్నారు. రాష్ట్రంలో 80 లక్షల మంది అర్హత కలిగిన రైతన్నలు ఉంటే, ఈ ఏడాది సైతం ఇస్తున్నది కేవలం 46.86 లక్షల మందికే. ముచ్చటగా 30 లక్షల మంది రైతులకు మళ్లీ ఎగనామమే. తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో సంవత్సరం రైతులకు కత్తెరేశారు. మూడో యేడు పథకాన్ని నామమాత్రం చేశారు. సుఖీభవను సగం సగం చేశారు.” అని షర్మిల విమర్శించారు.కూటమి ప్రభుత్వం పంట నష్ట పరిహారాన్ని ఎగ్గొట్టిందని.. మద్దతు ధరలకు మంగళం పాడిందని షర్మిల మండిపడ్డారు. పంట భీమాకి ధీమా లేకుండా చేశారని.. ఎరువులు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్డులు ఇస్తామని చెప్పి 30 లక్షల మంది కౌలు రైతులను కకావికలం చేశారన్న షర్మిల.. మండిపడ్డారు.

# ముద్రగడ పద్మనాభానికి అస్వస్థత హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స



**హైదరాబాద్:** ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురయ్యారు.. ఆయనకు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు. ముద్రగడ కిడ్నీ సంబంధ సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. . ఆయనకు రెండు రోజులుగా వైద్యం అందిస్తున్నారు. ఆయన కోలుకుంటున్నారని.. పది రోజుల పాటూ విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు పద్మనాభం ఆరోగ్యం గురించి ఆందోళన అవసరం లేదని.. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కుటుంబ సభ్యులు తెలిపారు. ముద్రగడ గతేడాది కూడా అస్వస్థతకు గురికాగా హైదరాబాద్‌లో ట్రీట్మెంట్ తీసుకున్నారు.మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, వైఎస్సా ర్‌సీపీ ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన హైద రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన కిడ్నీ సంబంధమైన సమస్యతో బాధపడుతుండగా.. రెండు రోజులుగా డయాలసిస్ చేస్తున్నారు.. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలు స్తోంది. ముద్రగడ ఆరోగ్యంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆరా తీసినట్లు సమా చారం. ముద్రగడ పద్మనాభం ఇటీవల శ్వాస సమస్యలు, యూరినరీ ఇన్‌ఫెక్షన్, ఇతర సమస్యలతో ఇబ్బందిపడ్డారు. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే ఆయన మళ్లీ అస్వస్థతకు గురికా వడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలుస్తోంది ముద్రగడ పద్మనాభం ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రిలో ఆయన కోలుకుంటున్నారని తెలిపారు. ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు ఆయనకు 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారంటున్నారు. ముద్రగడ పద్మనాభం అనారోగ్య కారణాలతో రామచంద్రాపురంలో నిర్వహించే వైఎస్సార్‌సీపీ కాపు నేతల సమావేశానికి దూరంగా ఉంటారని చెబుతున్నారు. ముద్రగడ త్వరగా కోలుకోవాలని ఆయన అభిమానులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆకాంక్షించారు.ముద్రగడ పద్మనాభం గతేడాది జులై నెలలో కూడా అస్వస్థతకు గుర య్యారు. ముందు ఆయనకు కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అయితే ఆయన షుగర్ లెవల్స్ పడిపోవడంతో ఆస్పత్రికి తరలించారు..అక్కడ ట్రీట్మెంట్ అందించారు.

## అమరావతికి ఐదు గంటల్లో నేషనల్ హైవే నాలుగు లైన్లుగా అక్కడ మెయిన్ జంక్షన్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ ఉండేలా ప్లాన్ చేసింది. కేంద్రం సహకారంతో కొత్తగా రోడ్లకు సంబంధించి ప్రాజెక్టుల్ని తీసుకొచ్చే పనిలో ఉంది. అనంతపురం జిల్లా నుంచి అమరావతికి వెళ్లడానికి హైవేలు, రోడ్లకు సంబంధించిన ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేందుకు నేషనల్ హైవే-544జీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం 624 కి.మీ.ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ విజయవాడ నుంచి బెంగళూరుతో కనెక్ట్ చేస్తోంది. విజయవా నుంచి నేషనల్ హైవే 16 మీదుగా వచ్చి ప్రకాశం జిల్లా ముప్పవరం, అద్దంకి మీదుగా హైవే వెళుతుంది. ఈ హైవే పూర్తి చేస్తే 110 కి.మీ.లు దూరం తగ్గి, ప్రయాణ సమయం తగ్గుతుందంటున్నారు. ఈ హైవే ప్రకాశం, నెల్లూరు, కడప, శ్రీ సత్యసాయి జిల్లా మీదుగా వెళుతుంది. అలాగే అనంతపురం జిల్లా నుంచి అమరావతి వెళ్లేందుకు రోడ్ల అనుసంధానంపై ఫోకస్ పెట్టారు. మలకవేముల క్రాస్ దగ్గర జంక్షన్ ఏర్పాటు చేసి బీకేవీ (బెంగళూరు, కదిరి, విజయవాడ) ప్రాజెక్టు ద్వారా అనంతపురం జిల్లా జిల్లా నుంచి అమరావతికి కేవలం 5 గంటల్లో చేరేలా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. ముదిగుబ్బ నుంచి కదిరి వరకు 4 లైన్ హైవేను రూ. 707 కోట్లతో నిర్మించనున్నారు. అనంతపురం, బెంగళూరులను అనుసంధానం చేసే రోడ్లను మలకవేముల క్రాస్ దగ్గర కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా విజయవాడకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి నాలుగు లైన్ల రోడ్డు కూడా ప్రతిపాదించారు. అనంతపురం నుంచి ఉరవకొండకు రోడ్డు ప్రతిపాదన కన్సల్టేషన్ స్థాయిలో ఉంది.

# మరికొన్ని గంటల్లో వర్షాలు ఆరెంజ్ అలర్ట్ జారీ




**ఆంధ్రప్రదేశ్:** ప్రజలకు ముఖ్య గమనిక. మరికొన్ని గంటలలో ఏపీలోని పలు ప్రాంతాలలో పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వచ్చే మూడు గంటల్లో పార్వతీపురం మన్యం జిల్లాలో అక్కడక్కడా పిడుగులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ,చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ అంచనా వేశారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు విదర్భ,ఛత్తీస్‌గఢ్ మీదుగా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వరకు ద్రోణి కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో ఆదివారం రోజున రాయలసీమ జిల్లాలలో చెదురు మదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే బాపట్ల, నెల్లూరు జిల్లాలలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగిలిన జిల్లాలలో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలకు ఆస్కారం ఉందని అంచనా వేసింది. బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. అయినప్పటికీ వాతావరణం మాత్రం ఇంకా చల్లబడటం లేదు. పగటి పూట ఉష్ణోగ్రతలు, ఉక్కబోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నుంచి వాతావరణంలో మార్పులు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్షం పడే అవకాశాలు ఉన్నాయని.. తెలంగాణలోనూ పలు జిలాల్లలో వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సెంట్రల్, దక్షిణ తెలంగాణ జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు.

# కాకినాడ జ్ఞానేశ్వరి కేసు రెండేళ్ల చిన్నారి అదృశ్యం 2 వారాల గాలింపు జవాబు దొరకని చిక్కుముడులెన్నో




**కాకినాడ జిల్లా:** తుని మండలం సీహెచ్ అగ్రహారం గ్రామంలో రెండు వారాల కిందట కనిపించకుండా పోయిన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి (జాహ్నవి) అదృశ్యం కేసులో మిస్టరీ వీడటం లేదు. చిన్నారి కనిపించకుండా పోయి రెండు వారాలు దాటుతున్నా.. పోలీసులు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నా.. గాలింపులో ఆధారాలు లభ్యం కావటం లేదు. చిన్నారిని ఎవరైనా ఎత్తుకెళ్లారా.. అడవి జంతువులు దాడి చేశాయా.. ప్రమాదవశాత్తూ ఎక్కడైనా పడిపోయిందా ఇలా వివిధ కోణాలలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. 400 మంది సిబ్బంది.. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు.. దట్టమైన భూభాగాన్ని జల్లెడ పట్టే థర్మల్ డ్రోన్లు.. సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ టవర్ డేటా విశ్లేషణ.. అడవిలో రహస్యంగా అమర్చిన కెమెరా ట్రాప్‌లు, జంతువులను ఆకర్షించేందుకు మాంసంతో నింపిన బొమ్మలు.. లక్ష రూపాయల రివార్డు.. కాకినాడ జిల్లా సీహెచ్ అగ్రహారం గ్రామంలో కనిపించకుండా పోయిన రెండేళ్ల చిన్నారి సుంకర జ్ఞానేశ్వరి ఆచూకీ కనిపెట్టేందుకు చేపట్టిన, చేపడుతున్న చర్యలివి. అయినా ఫలితం లేదు.గంటలు రోజులయ్యాయి.. రోజులు వారాలయ్యాయి.. పాప జాడ మాత్రం కానరావటం లేదు. జ్ఞానేశ్వరి అదృశ్యం, పాప ఆచూకీ కనిపెట్టేందుకు చేపట్టిన ఆపరేషన్.. ఇటీవలి కాలంలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద గాలింపు చర్యలలో ఒకటిగా మారింది.

**జూన్ 6న ఘటన..**

సుంకర గణేష్, భవాని దంపతులు సీహెచ్ అగ్రహారంలో ఉన్న 50 ఎకరాల పామాయిల్ తోటలో సంరక్షకులుగా పనిచేస్తున్నారు. జూన్ ఆరో తేదీ.. భవానీ వంట పనిలో, గణేష్ ఇతర పనుల్లో నిమగ్నమై ఉన్నారు. పాప జ్ఞానేశ్వరి భవానీ వద్ద ఉందని గణేష్.. గణేష్ వద్ద ఉందని భవానీ భావించారు. అయితే కొన్ని గంటల తర్వాత చిన్నారి కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అయితే అదే రోజు మధ్యాహ్నం, ఆ ఊరికి చెందిన ఓ వ్యక్తి జ్ఞానేశ్వరిని కొండ సమీపంలో, పెంపుడు కుక్కతో పాటుగా చూశానని చెప్తున్నారు. చిన్నారి దగ్గరకు వెళ్లి ఇంటికి తీసు కురావడానికి ప్రయత్నిస్తే.. కుక్క తీవ్రంగా ప్రతిఘటించిందని తెలిపారు. ఆ తర్వాత అతను జ్ఞానేశ్వరి కుటుంబానికి ఆ విషయాన్ని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఆ తర్వాత నుంచి జ్ఞానేశ్వరి ఇంకెవరికీ కనిపించలేదు.పాప కనిపించకుండా పోయిందనే ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 40 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది. వీరంతా చెరువులు, గుంటలు, ఆ చుట్టపక్కల ప్రాంతాలను జల్లెడ పట్టారు. అలాగే దట్టమైన అడవిలో దారి చూపేందుకు నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ నుంచి అటవీ శాఖ నిపుణులను రప్పించారు. థర్మల్-ఇమేజింగ్ డ్రోన్లతో రాత్రి వేళ ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. 38 సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. 170కి పైగా ఫోన్ రికార్డులను విశ్లేషించారు, కానీ.. ప్రయోజనం లేకపోయింది.

# విజయవాడ సాయికృష్ణ కేసు స్వర్గపురి శ్మశాన వాటికకు వెళ్లిన పోలీసులు ఈ రెండు తేదీలు కీలకం కీలక అప్డేట్



**విజయవాడ:** విజయవాడలో మిస్టరీగా మారిన గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. రెండో రోజు కృష్ణలంక పోలీసు స్టేషన్లో ఏసీపీ దైవ ప్రసాద్ బృందం విచారణ చేపట్టింది. ఇవాళ విజయవాడ కృష్ణలంక స్వర్గపురి శ్మశాన వాటికలో పోలీసుల విచారణ చేపట్టారు. గత నెలలో జరిగిన గుర్తు తెలియని మృతదేహాలకు సంబంధించిన దహనాలపై పటమట సీఐ పవన్ కిషోర్ విచారణ చేశారు. స్వర్గపురి శ్మశానవాటికలో సిబ్బంది నుంచి వివరాలు ఆరా తీశారు. మే నెలకు సంబంధించి ఎన్ని మృతదేహాలను దహనం చేశారో అడిగి తెలుసుకున్నారు. మే నెల 24, 25 తేదీల్లో దహనం చేసిన అనాథ మృతదేహాల వివరాలను పోలీసులు సేకరించారు. స్వర్గపురిలో రికార్డ్స్ పరిశీలించారు.. మే 24, 25 తేదీల్లో నాలుగు అనాథ శవాలను దహనం సిబ్బంది చెబుతున్నారు. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో టాస్క్ ఫోర్స్ పోలీసులు, కృష్ణ లంక పోలీసుల స్టేట్మెంట్ కీలకంగా మారింది. ఈ కేసుకు సంబంధించి కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు టాస్క్ ఫోర్స్ ఏసీపీ లతా కుమారి వచ్చారు. మార్కాపురం నుంచి సాయికృష్ణను తీసుకొచ్చిన తర్వాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ చేశారనే సమాచారంతో లతా కుమారిని విచారణకు పిలిచారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో లతా కుమారిని ఏసీపీ దైవ ప్రసాద్ బృందం ప్రశ్నించింది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి శనివారం తెల్లవారు జామున 3 గంటల వరకు ఏసీపీ దైవ ప్రసాద్ పలువురి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేశారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు ఆధారంగా 8 మందిని ప్రశ్నించారు. మరోవైపు ఏసీపీ దైవ ప్రసాద్ ఆధ్వర్యంలో మొదటి రోజు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి నుంచి వివరాలు సేకరించారు.అలాగే సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి సీఐ నాగరాజుపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేశారు. సీఐ నాగరాజు సాయికృష్ణను చంపేస్తానని.. ఫోటో, దండ రెడీ చేసుకోమని తనతో చెప్పారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ తనను తిట్టి బయటకు పొమ్మని బెదిరించారన్నారు. విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో సీఐ నాగరాజుపై బీఎన్ ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విజయలక్ష్మి సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు.